కుతుబ్‌షాహీ యుగం

కాకతీయ రాజ్య పతనంతో ఆంధ్రదేశంలో ముస్లిం అధికార స్థాపన జరిగింది. ఆరవీటి, ముసునూరి, రెడ్డినాయకులు నడిపిన 'స్వాతంత్ర్య ఉద్యమ' ఫలితంగా క్రీ శ. 336 నాటికి ఆంధ్రదేశం నుండి ముస్లిం అధికారం అస్త మించింది. కాని క్రీ.శ. 1347 లో గుల్బర్గాలో బహమనీ రాజ్యస్థాపన కాలం నుండి ఆంధ్ర నాయక రాజ్యాలకు ముస్లిం ప్రమాదం ఏర్పడి, క్రమంగా తెలంగాణా, తీరాంధ్ర ప్రాంతాలు ముస్లిముల వశమయినాయి. క్రీ శ. 1500 సం॥ ప్రాంతానికి బహమనీ రాజ్యం విచ్ఛినమై ఐదు స్వతంత్ర ముస్లిం రాజ్యా లేర్పడి నాయి. వానిలో గోల్కొండ రాజధానిగా పాలించిన కుతుబ్‌షాహీ వంశస్థులు రాకాసిగండి యుద్ధానంతరం క్రమంగా విస్తరించి ఆంధ్రదేశాన్ని సమైక్యం చేసి సుమారొక శతాబ్దంన్నర కాలం పాలించి ఆంధ్ర సంస్కృతిని పోషించి తెలుగు ప్రజల ఆదరాభిమానాలు బడసినారు. క్రీ.శ. 1687 లో కుతుబ్‌షాహీ రాజ్యం మొగలాయీల వశమై దక్కన్ సుబాలో అంతర్భాగమయింది. నాటికే ఆంగ్లే యులు దేశంలో స్థావరా లేర్పరచుకొన్నారు. పాశ్చాత్య సంస్కృతీ ప్రభావం ప్రజల్లో వ్యాపించసాగింది. అందుచే కుతుబ్‌షాహీలతో ఆంధ్రుల చరిత్రలో మధ్యయుగం అంతరించి ఆధునిక యుగారంభమైనదని నిర్ణయిస్తారు.

కుతుబ్‌షాహీలు

సుల్తాన్ కులీ

గోల్కొండ రాజ్యస్థాపకుడైన సుల్తాన్ కులీ మధ్యఆసియాలోని కారాకు సీల్ తెగకు చెందినవాడు. హమ్దన్ (దక్షిణ ఇరాన్) కేంద్రంగా వీరు మధ్య ఆసియా రాజకీయాల్లో ఒక శతాబ్ది కాలం ప్రముఖపాత్ర వహించినారు. సుల్తాన్ కులీ తండ్రి షేర్ కులీ, తల్లి మలిక్‌సాలె. ఆకునేవ్ తెగతోటి సంఘర్షణలో కారాకుసీల్ తెగ ప్రాబల్యం కోల్పోయి రాకుమారులకు ప్రాణాపాయం ఏర్పడ్డ పరిస్థితుల్లో సుల్తాన్ కులీ తన పినతండ్రియైన అల్లా కులీతో కలిసి భారతదేశానికి వచ్చినాడు. ఢిల్లీ సుల్తాన్ షీజించి ఉత్తర భారత రాజకీయాలు ఆశాజనకం కానందున ఉభయులు బహమనీ రాజ్యం చేరినారు. నాటికే షియాబ్ ఉద్దీన్ మహ మూద్ పాలనలో బహమని రాజ్యం కూడ అంత్యదశలోనే వుంది. కాని ఉత్తర